

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 25-2-2026 | పేజీలు: 16

# రోడ్డు ప్రమాదాలు అవగాహ న తో నివారణ సాధ్యం

హెల్మెట్ ధరించేలా, ట్రాఫిక్ ని య మాలు పాటించేలా ప్రోత హించాలి

గృహలక్ష్మిలు తలుచుకుంటే ప్రమాదాలు నివారించవచ్చు

తమ కుటుంబ సభ్యులు హె ల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలి

ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించేలా పర్యవేక్షించాలి

ప్రమాదాల నివారణకు తమ వంతు పాత్ర పోషించాలి

పాల్గొన్న డ్వాక్రా మహిళలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి, ఆ శా కార్యకర్తలు

ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్ర జలకు చైతన్య పరచాలి

తమ ఇంట్లో భర్త, పిల్లలు, అ న్నదమ్ములు, కుటుంబ సభ్యు లు హెల్మెట్ ధరించినది వాహ నం నడప కుండా గమనించా లి, పాల్గొన్న జిల్లా అధికారులు




## ఫిబ్రవరిలో అకాల వర్షాలు
# రైతుల్లో ఆందోళన

కోత దశలో పంటలకు వానల ముప్పు

పత్తి,ఇతర పంటలకు నష్టభయం సీజన్‌కు విరుద్ధంగా వర్షాలు

తడిసిన పంట నాణ్యత తగ్గుదలపై రైతుల కలవరము

ధరలు పడిపోతాయనే భయం ఆర్థికంగా ఇబ్బందులు

నష్టాల అంచనా వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఫిబ్రవరి వానలుడ ప్రకృతి వైవిధ్యమా లేక రైతుకి పరీక్షనా?

అకాల వర్షాలతో వ్యవసాయ కుటుంబాల్లో అనిశ్చితి



# అరాచకాలు, దౌర్జన్యం తో ము న్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది

పోలీసులు అందుకు వత్తాసు పలికారు

ప్రశ్నించినందుకే పార్టీ నేతలపై కేసులు

బహిరంగంగా పోలీసులను దూషించిన వారిపై చర్యలు లేవు

బిఆర్ఎస్ నేతలనే వేధింపుల కు గురి చేస్తున్నారు

వచ్చేది మాదే ప్రభుత్వం ఎక్కడ దాగివున్న వెతికి తీ స్తాం

నిలిచిపోయిన మున్సిపాలిటీ లలో తక్షణమే ఎన్నికలు నిర్వ హించాలి

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అదిలాబాద్ జైల్లో మాజీ ఎ మ్మెల్యే బాల్క సుమన్ ను ప రామర్శించిన కేటీఆర్

9లో

# ఆర్టీసీ డ్రైవర్ రామారావుని భేషరతుగా డ్యూటీలోకి తీసుకోవాలి



**ఆసిఫాబాద్: ఫిబ్రవరి24,(ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ డిపో పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవరు రామారావుని భేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపోలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 23వ తేదీన జరిగిన ఫ్యాటల్ ఆక్సిడెంట్ లో రామారావుది ఎలాంటిది తప్పులేదని,అయినప్పటికి ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సస్పెన్షన్ చేశారని ఆరోపించారు.ఆగి ఉన్న బస్ ను బొలెరో ఢీకొని యాక్సిడెంట్ జరిగిందని,ఇందులో రామారావుది ఎలాంటి తప్పు లేదని తెలిపారు. జనవరి 24న లిఫ్ట్ ఆర్డర్ ఇచ్చారని మళ్లీ రీ ఎంక్వయిరీ పేరుతో రామారావుని సస్పెన్షన్ చేయడం సరికాదన్నారు. అధికారులు పూటకో మాట మాట్లాడుతూ.. రామారావుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పుకొచ్చారు.బస్సు ప్రమాదంలో డ్రైవర్ రామారావుకి ఎలాంటి తప్పు లేదని అధికారులే లిఫ్ట్ ఇచ్చి మళ్ళీ రద్దు చేయడం ఆర్టీసీ చరిత్రలో ఎక్కడ లేదని అన్నారు. కొంతమంది అధికారులు తమ స్వలాభం కోసం డ్రైవర్లను,కార్మికులను,భయబ్రాంతులకు గురి చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి రామారావుని తిరిగి ఎలాంటి షరతులు లేకుండా డ్యూటీలోకి తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్లో ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ కార్యదర్శి టి. దివాకర్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, పిడుగు శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ రజాకర పాలన నశించాలనీ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన



**మంచిర్యాల, 24, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక, గుండాయిజం రాజకీయాలకు నిరసనగా మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పట్టణ ఐబీ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిపై నిరాధారణమైన తప్పుడు ఆరోపణలు చేయడాన్ని, ఆయన క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడాన్ని ఖండిస్తూ ఈ ఆందోళనను చేపట్టారు. అలాగే బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు రాజ్‌కుమార్, శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్, బొట్ల సత్యం మాట్లాడుతూ, ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించిన ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డిపై అక్కసుతో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శాసనసభ సభ్యుడైన ప్రజాప్రతినిధికే భద్రత లేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయంటే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటో ప్రజలే గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు బెదిరింపులకు భయపడే వారు కాదని, ప్రతి కార్యకర్త వంద మంది సైనికులతో సమానమని హెచ్చరించారు. ఇకపై బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడితే తగిన విధంగా ప్రతిఘటన ఉంటుందని కాంగ్రెస్ నాయకులకు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, మాజీ కౌన్సిలర్లు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ జోన్ల నాయకులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# తిర్యాణి లో సంపూర్ణత అభ్యాన్2.0 ప్రారంభోత్సవం

**తిర్యాణి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** మండలంలోసంపూర్ణత అభ్యాన్2.0 ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ డేవిడ్ మాట్లాడుతూ. సంపూర్ణత అభ్యన్2.0 పుట్టిన బిడ్డ బరువు, పి హెచ్ సి సి హెచ్ సి పై ప్రత్యేక శ్రద్ధ అంగన్వాడీ లో ఎత్తుల కోలతలు, మరుగుదొడ్లు నిర్వహణ అంగన్వాడీలు అందించే పౌష్టికాహారం లు, పశువుల టీకలు, తదితర అంశాలతో ఇండికేటర్లు ఉండనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కలిసి పని చేసినప్పుడే లక్షలు చేరుకుంటామని పేర్కొన్నారు. గత సంపూర్ణత అభ్యన్1.0 లో ఏవిధంగానైతే కలిసికట్టుగా రాణించి దేశంలో నెంబర్ వన్ స్థానానిలో నిలబెట్టారు ఇప్పుడు కూడా ఆ విధంగానే కృషి చేయాలని కోరారు గ్రామాల్లో మరుగుదొడ్ల వాడకాలు పెరిగి గ్రామాలు అన్ని పరిశుభ్రంగా మారాయని అభినందించారు. సమైక్య సంఘాల నుండి గ్రామాల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆశ అంగన్వాడి కార్యకర్తలు అద్భుతంగా పనిచేస్తున్నారని అభినందించారు. వ్యవసాయ, పశు సంపద నీటి వనరులు తదితర అంశాలను కేంద్రీకృతం చేసి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ దత్తు మూర్తి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, ఎమ్మార్వో శ్రీనివాస్, డాక్టర్ పల్లవి, సిడిపిఓ తిరుపతమ్మ, ఎంఈఓ అంజయ్య, ఏవో వినయ్, ఎం పి ఓ ప్రశాంత్, ప్రోగ్రాం ఆర్గనైజర్ బాలరాజ్ సూపర్డెంట్ శ్రీనివాస్, సర్పంచులు, ఆశ,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఇంచార్జి అధికారులతో పాలన ఎలా?

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో పలు శాఖలలో జిల్లా ఇంచార్జి అధికారులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వ్యవసాయశాఖలో జిల్లా అధికారిగా ముందుగా విధులు నిర్వర్తించిన అధికారి రైతుల వ్యవసాయానికి సంబందించి యూరియా అందించడంలో కొంత నిర్లక్ష్యం జరిగింది అనే ఆరోపణలతో లాంగ్ లీవ్లో ఉన్నట్టు సమాచారం.ప్రస్తుతం జిల్లా ఇంచార్జి అధికారిగా సురేఖ విధులు నిర్వర్తిస్తున్నారు.అసిస్టెంట్ లేబర్ కమీషనర్ కార్యాలయంలో కొన్ని నెలలుగా ఇంచార్జి లేబర్ కమీషనర్ గా సత్యనారాయణ విధులు నిర్వర్తిస్తున్నట్టు తెలిసింది.పెద్దపల్లి జిల్లాలో ఈయనే రెగ్యులర్ అసిస్టెంట్ లేబర్ కమీషనర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.జిల్లా పశువైద్యధికరిగా విధులు నిర్వర్తించిన శంకర్ మీద అవినీతి ఆరోపణలు రావడంతో పశు వైద్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న గంగారాంను జిల్లా పశువైద్యధికరిగా ఆశాఖ నియమించింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వర్తించిన డా.హరీష్ రాజ్ 2025లో పదవి విరమణ పొందడంతో ఫ్యామిలీ అండ్ హెల్త్ వైద్య ఆరోగ్యశాఖ జిల్లాలో ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వర్తించిన డా.ఎస్.అనితకు డిఎం.అండ్.హెచ్ఓ గా బాధ్యతలు అప్పగించారు.జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడిగా విధులు నిర్వహిస్తున్న చాతరాజుల దుర్గాప్రసాద్ కు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారిగా ఆ శాఖ అదనపు బాధ్యతలు అప్పగించింది.జిల్లా సహకార సంఘం కోపరేటివ్ అధికారి బి.మోహన్ ఇంచార్జి అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారని సమాచారం.జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య సైతం ఇంచార్జి అధికారిగా కొనసాగుతున్నారు.మంచిర్యాల జిల్లాగా ఏర్పడి దశాబ్ద కాలం గడుస్తున్న ప్రభుత్వం ప్రతిష్టాకమైన శాఖలలో ఇంచార్జి అధికారులతో కాలం గడపడంతో ప్రభుత్వ పథకాలు గాడి తప్పే ఆస్కారం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలో పలు శాఖలకు రెగ్యులర్ జిల్లా అధికారులను నియమించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# గంభీరావుపేట మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి

మంచిర్యాల డిఎంకు సర్పంచుల వినతి



మంచిర్యాల డిపో నుండి తిర్యాణి మండలానికి వచ్చే ఆర్టీసీ బస్సులను గంభీరావుపేట గ్రామ పంచాయతీ మీదుగా నడపాలని కోరుతూ గంభీరావుపేట సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య, తిర్యాణి సర్పంచ్ మడవి రాజేష్ మంగళవారం మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ బస్సులు గంభీరావుపేట గ్రామం మీదుగా రాకపోకలు సాగించేవని, అయితే ప్రస్తుతం ఆ మార్గంలో బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని గంభీరావుపేట మహిళలు వినియోగించుకోలేకపోతున్నారని, రవాణా సౌకర్యం లేక వారు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కావున మంచిర్యాల నుండి ఉదయం 9 గంటలకు వచ్చే బస్సుతో పాటు, రాత్రి సుంగాపూర్ వెళ్లే బస్సును గంభీరావుపేట, వాయ తిర్యాణి, తలండి మీదుగా ప్రయాణించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్, ఉప సర్పంచ్ కుదురుపాక పవన్, కోర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి)::** ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని మొత్తం 19 పరీక్ష కేంద్రాల్లో తేది 25-02-26 నుండి 18-03-26 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా విధించిన నిబంధనలు ఇవి పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. నిషేధిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరగడం నిషేధం. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని

# తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలి



**మంచిర్యాల, 24, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంపై తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక హర్షం వ్యక్తం చేసింది. మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మంగళవారం ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. అభయహస్తం పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీతో పాటు ఫ్రీడం ఫైటర్ శాఖ అధికారులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వానికి 8 వారాల గడువు విధిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని ఆరోపిస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు హైకోర్టును ఆశ్రయించగా, దీనిపై సుదీర్ఘ విచారణ చేపట్టిన ధర్మాసనం అర్హులైన ఉద్యమకారులకు 8 వారాల్లోగా హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ హైకోర్టు తీర్పుపై మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక స్పందిస్తూ, ఈ నిర్ణయం పట్ల ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపింది. రానున్న వారం రోజుల్లోనే మంచిర్యాల జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లాలోని తెలంగాణ ఉద్యమకారులందరూ తమ పూర్తి వివరాలను నంబర్: 7989662878 ద్వారా సంప్రదించి అందజేయాలని ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కోరారు.

# విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డు రీన్యూవల్‌కు ప్రత్యేక శిబిరాలు అవసరం



**మంచిర్యాల, 24, ఫిబ్రవరి,( ప్రజా జ్యోతి):** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డుల రీన్యూవల్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాలు కల్పించేందుకు యాజమాన్యం 2018 సంవత్సరం నుంచి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెడికేర్ స్కీం పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఒక్కో విశ్రాంత ఉద్యోగి నుంచి నలభై వేల రూపాయలను వసూలు చేసి, రిటైర్డ్ ఉద్యోగి అలాగే అతని లేదా ఆమె జీవిత భాగస్వామికి జీవితాంతం ఎనిమిది లక్షల రూపాయల విలువైన ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ స్కీమ్‌లో దాదాపు నలభై వేల మంది విశ్రాంత ఉద్యోగులు సభ్యులుగా ఉన్నారు. ఈ మెడికల్ కార్డు ద్వారా యాజమాన్యం ఒప్పందం చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులతో పాటు నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో టారిఫ్ ప్రకారం కేవలం ఇన్‌పేషెంట్ వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఔట్‌పేషెంట్ చికిత్సకు ఈ పథకంలో అవకాశం లేదు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ కోసం జీవన్ ప్రమాణ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి మెడికల్ కార్డును రీన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.ప్రతినెల పొందే పెన్షన్ కోసం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌ను, మెడికల్ కార్డు కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను ఎంపిక చేయాల్సి ఉండగా, ఈ ప్రక్రియపై సరైన అవగాహన లేకపోవడంతో అనేక మంది విశ్రాంత ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. . గతంలో ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నవంబర్ నెలలో సింగరేణి అన్ని ఏరియాల్లో "డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్" కార్యక్రమం నిర్వహించి ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు స్వీకరించినప్పటికీ, ఈ సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా దాదాపు రెండు వేల మంది విశ్రాంత ఉద్యోగులు తమ మెడికల్ కార్డులు ఇంకా



# బాలికలను వేధించే వారిపట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో షీటీమ్స్ సిబ్బంది మఫ్టీలో పర్యవేక్షణ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ షీ టీమ్, ఆసిఫాబాద్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు కళాశాలలో చదువుతున్న విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రేరణాత్మక తరగతులు నిర్వహించి, సమయ నిర్వహణ టైమ్ మేనేజ్‌మెంట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో షీ టీమ్స్ సిబ్బంది మఫ్టీలో తిరుగుతూ పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ సమయంలో ఎవరైనా బాలికలను ఇబ్బంది పెట్టినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల పిల్లలపై పడే దుష్ప్రభావాలను వివరించారు. సోషల్ మీడియా కారణంగా కలిగే మానసిక ఒత్తిడి, చదువుపై ప్రతికూల ప్రభావం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికలను వేధించే వారిపట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసిఫాబాద్ షీ టీం ఫోన్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ రహీం, షీ టీం ఎస్సై బిక్కులాల్, సిబ్బంది స్వప్న, రజని, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ క్రీడల్లో పలువురు ఆసిఫాబాద్ పోలీసుల పతకాల సాధన

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన నాల్గవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కు చెందిన పోలీసులు పలు పతకాలను సాధించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి నితిక పంత్ వారిని ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.సెపక్ తక్రా క్రీడా విభాగం- సిల్వర్ మెడల్స్ పొట్ట గోపి కెప్టెన్ పిసి 820, కిరణ్ కుమార్ పిసి 888,రాజేష్ పిసి 709,మహిళల బాడ్మింటన్ డబుల్స్ ఓపెన్-సిల్వర్ మెడల్ మహిళ కానిస్టేబుల్ సువార్త పిసి 4320 ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్, బాక్సింగ్ - సిల్వర్ మెడల్ పూల్ సింగ్ పిసి 3862 ఎఆర్ హెడ్ క్వార్టర్స్ టైక్వాండో - బ్రాంజ్ మెడల్ పూల్ సింగ్ పిసి 3862 ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ టైక్వాండో - బ్రాంజ్ మెడల్ ఎస్. వినయ్ కుమార్ పిసి 3916 ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితిక పంత్ విజేతలను ప్రత్యేకంగా అభినందిస్తూ, క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ వామన మూర్తి, ఆర్.ఐ స్పెషల్ పార్టీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# తెలంగాణలో నిరుద్యోగ యువత ఆవేదన పెరుగుతోంది



**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):** తెలంగాణ నేలపై చదివిన ప్రతి యువకుడి గుండెలో ఒక కల ఉంది..తల్లిదండ్రుల త్యాగానికి ప్రతిఫలం ఇవ్వాలనే కల డిగ్రీ పట్టా అందుకున్న రోజు ఇంట్లో వెలిగిన దీపాలు..ఈరోజు మాత్రం నిరీక్షణలో మసకబారుతున్నాయి. గోడకు తగిలించిన సర్టిఫికేట్ ఒక్క కాగితం కాదు..అది ఒక తండ్రి చెమట, ఒక తల్లి కన్నీరు, ఒక కుటుంబం ఆశ. ఎంత చదివినా ఎన్ని పరీక్షలు రాసినా నోటిఫికేషన్ ఎప్పుడు? అన్న ప్రశ్నకు సమాధానం రాకపోవడం యువత గుండెల్లో నిశ్శబ్దాన్ని పెంచుతోంది. హెల్త్ అసిస్టెంట్ (మేల్) కోర్సు పూర్తి చేసిన యువకుడు గ్రామంలో నడుస్తూ ఉంటే ప్రజలు అడుగుతున్నారు..ఎప్పుడెప్పుడు ఉద్యోగం వస్తుంది బాబూ? అతని పెదవులపై చిరునవ్వు కానీ గుండెల్లో మాత్రం బాధ. ఒక తల్లి తన గాజులు అమ్మి ఫీజులు కట్టిందిడ ఒక తండ్రి అప్పులు చేసి చదివించాడు. ఇప్పుడు అదే తల్లిదండ్రులు పిల్లల ముందు ధైర్యంగా ఉంటారు.కానీ రాత్రిళ్లు మౌనంగా ఆకాశం వైపు చూస్తూ దేవుడ్ని అడుగుతారు.మా బిడ్డకు ఒక అవకాశం ఇవ్వు అని స్నేహితుల్లో కొందరు చిన్న పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. అయినా వారి కల మాత్రం పెద్దదే ఒక రోజు నేను ప్రభుత్వ ఉద్యోగి అవుతాను అన్న నమ్మకం. ఇది కేవలం ఉద్యోగం కోసం పోరాటం కాదు.ఇది గౌరవం కోసం. ఇది కుటుంబ ఆశల కోసం. ఇది తల్లిదండ్రుల కన్నీళ్లకు విలువ ఇవ్వాలనే సంకల్పం. యువత గుండెల్లో ఉన్న ఆ తపనను వినాలి..వారి నిరీక్షణకు ముగింపు రావాలి..చదివిన ప్రతి అక్షరం ఫలించాలని..వారి కల ప్రతి ఇంట్లో మళ్లీ నవ్వులు పూయాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతలో అసంతృప్తి మరింత తీవ్రమవుతోంది. ఎంతో ఆశలతో ఎదురుచూస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై స్పష్టత లేకపోవడంతో అభ్యర్థులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి కృషి చేసిన యువతకు నోటిఫికేషన్లు ఆలస్యమవడం వారి భవిష్యత్తుపై అనిశ్చితిని పెంచుతోంది. చదువులు పూర్తిడ అవకాశాలు కనిపించడంలేదు డిగ్రీలు, పీజీలు, డిప్లొమాలు పూర్తి చేసి సర్టిఫికెట్లు చేతబట్టి తిరుగుతున్న యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లకు వెళ్లడం, ఫీజులు చెల్లించడం, పుస్తకాలు కొనడం..ఇలా సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ స్పష్టమైన ఫలితం కనిపించడం లేదని అభ్యర్థులు చెబుతున్నారు.



## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాఘవేంద్ర కరిమల కళాశాల విద్యార్థి ప్రతిభ

**జన్నారం,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి) :** సీఎం కప్ పోటీలో భాగంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కొట్టే అభిషేక్ ప్రతిభ కనబరిచి రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఇటీవల జరిగిన మండల జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్రచంద్రశేఖర్ కొట్టే అభిషేక్ ను అభినందిస్తూ పిల్లలకు ఇలాంటి కలలు ఎంతో అవసరమని ముందు క్రీడల్లో ఇంకా రానించి మరెన్నో కప్పులు గెలవాలని అలాగే కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, డీన్ హేమలత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయకురాలిపై కేసు ఎత్తివేయకపోతే ఉద్యమం: బీఆర్ఎస్

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ జిల్లా నాయకులు ఎమ్మెల్యే కోవ లక్ష్మీపై నమోదైన కేసును తక్షణమే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్లోని తెలంగాణ భవన్లో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పార్టీ జిల్లా నాయకురాలు మర్సకోల సరస్వతీ మాట్లాడారు. క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికలను అడ్డుకోవడానికి అధికార పార్టీ కుట్రపూరితంగా వ్యవహరించిందని ఆమె ఆరోపించారు. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ఎన్నికలు జరగకుండా ప్రయత్నించారని విమర్శించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్తో పాటు ఎమ్మెల్యే కోవ లక్ష్మీపై తప్పుడు కేసులు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. కౌన్సిలర్ అభ్యర్థులను కార్యాలయానికి తీసుకెళ్తున్న సమయంలో రామకృష్ణపూర్ పోలీసులు ఎమ్మెల్యేపై అక్రమంగా కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఆదివాసీ నాయకురాలిపై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మరియు మిత్రపక్షాలకు 14 స్థానాలు లభించాయని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి వెంటనే చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.






## ఇంటర్మీడియట్ పరీక్షలకు వేలాయే!

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి24(ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ పరీక్షలు నేడు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారని సమాచారం.మంచిర్యాల జిల్లాలో మొత్తం 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారని తెలిసింది. ఈ పరీక్షలలో సుమారు 12వేల3వందల17 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని సమాచారం.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాలలోని గదుల్లో ఫ్యాన్లు,డెస్కు బెంచీలతో పాటుగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఏదైనా అస్వస్థకు లోనైతే అత్యవసర పరిస్థితుల కోసం ప్రాథమిక చికిత్స సౌకర్యం అందుబాటులో ఉంచారు.ప్రాథమిక కేంద్రంలోని ఒక ఏఎన్ ఎం,ఆశా కార్యకర్తలు సేవలు అందిస్తారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో ఐదు నిమిషాల్లో ఆలస్య సమయాన్ని సడలించినట్టు సమాచారం అందింది. పరీక్ష ఉదయం 9 గంటలకు ప్రారంభమైన 9 గంటల 05 నిమిషాలకు విద్యార్థి పరీక్ష కేంద్రానికి హాజరైన అధికారులు కేంద్రంలోకి అనుమతి ఇస్తారని తెలిసింది. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులను పరీక్షా కేంద్రాలోనికి 45 నిమిషాల ముందే అనుమతి ఇస్తారని అధికారులు తెలుపుతున్నారు.జిల్లాలోని కొంతమంది ప్రైవేట్ కళాశాలలో యజమానులు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులని హింసిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

## గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం

**నస్పూర్,ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిపిఓ/ఆర్ ఐ యాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి తహసిల్దార్ మల్లికార్జున్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏ. లుగా సేవలు అందించిన వారు గ్రామంలో జరిగే అన్ని విషయాలను ప్రభుత్వానికి అందించి ప్రజా సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు గ్రామ పాలన అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో ధ్రువపత్రాల జారీ, లబ్ధిదారుల ఎంపిక జి పి ఓ ల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. కులం, ఆదాయం ఇతర ధ్రువపత్రాల కొరకు మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చని, తద్వారా సమయం ఆదావుతుందని, పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, గత అనుభవం దృష్ట్యా రికార్డులపై గ్రామ పాలన అధికారులు అవగాహన కలిగి ఉన్నారని, ఈ మేరకు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సర్వేయర్ కు సహాయకులుగా వెళ్లవలసి ఉంటుందని, తద్వారా గ్రామ సంబంధిత భూములపై అవగాహన పొందుతుందని, గ్రామ పాలన అధికారులు తమ విధులు, అధికారాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విరాసత్, ముటేషన్ల విషయంలో మోకా మీద విచారణ జరపాలని సూచించారు.



# హెల్మెట్ ఉన్నవారికి పుష్పాభినందనడ లేనివారికి హెల్మెట్ పంపిణీ

**మంచిర్యాల , 24, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే "అరైవ్అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం రెండో విడతలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ప్రత్యేక కార్యక్రమును నిర్వహించారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం అత్యంత కీలకమని ప్రజలకు వివరించారు. హెల్మెట్ ధరించి వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించగా, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్లు పంపిణీ చేసి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చలాన్ విధించడం జరుగుతుందని, అయితే చలాన్ వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని సీపీ తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉండి, గాయాలు లేదా ప్రాణనష్టం కలగవచ్చని, దాని ప్రభావం కుటుంబాలపై తీవ్రంగా ఉంటుందని ఆయన



హెచ్చరించారు. ఇంటి నుంచి బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ సరిగా ధరించి, సేఫ్టీ లాక్ బిగించి వాహనం నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే బంధువులు, స్నేహితులు, పరిచయస్తులకూ హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సై రమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ద్వారా ప్రశ్నలకు జవాబులు

**అద్దె బస్సులు 3,275 ఆర్టీఐ ద్వారా వెల్లడించిన టీజీఎస్ఆర్టీసీ**

**మంచిర్యాల, 24, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) వద్ద ప్రస్తుతం మొత్తం 6,636 బస్సులు అందుబాటులో ఉన్నాయని, అదేవిధంగా 3,275 అద్దె (హైర్) బస్సులు పనిచేస్తున్నాయని ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. ఈ వివరాలు ఆగస్టు 31, 2025 నాటివిగా టీజీఎస్ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు.

**సిబ్బంది వివరాల ప్రకారం**

శాశ్వత డ్రైవర్లు 13,190, కాంట్రాక్టు డ్రైవర్లు 26, ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు 1,320 మంది ఉన్నారు. అలాగే శాశ్వత కండక్టర్లు 16,152, కాంట్రాక్టు కండక్టర్లు 881, ఔట్‌సోర్సింగ్ కండక్టర్లు 430 మంది ఉన్నట్లు వెల్లడైంది. మొత్తం మీద డ్రైవర్లు, కండక్టర్లు కలిపి 36,392 మంది శాశ్వత ఉద్యోగులు, 907 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 8,363 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం2005 కింద దరఖాస్తుదారుడైన సీనియర్ సిటిజన్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. వేణు మాధవ్ దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు స్పందనగా వెలుగులోకి వచ్చాయి. ఇక ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్సుల్లో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్ల వివరాలు కూడా ఆర్టీఐ ద్వారా వెల్లడయ్యాయి. టీజీఎస్ఆర్టీసీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం (బస్ భవన్) అందించిన సమాచారం




ప్రకారం 202223 ఆర్థిక సంవత్సరంలో 776 బస్సుల్లో, 202324లో 1,325 బస్సుల్లో, 202425లో 1,150 బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ ఆర్టీఐ చట్టం కింద పీఐఓ, సహాయ మెకానికల్ ఇంజినీర్ (ఓ) అధికారికంగా లేఖ ద్వారా సమాధానం ఇచ్చారు. అలాగే హైదరాబాద్‌లోని బస్ భవన్ కార్యాలయం నుంచి డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఓ అండ్ పీ), ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ కూడా ఈ వివరాలను ధ్రువీకరించారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల సంఖ్య, సిబ్బంది బలం, ప్రయాణికుల భద్రత చర్యలపై స్పష్టత రావడంతో ప్రయాణికులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల్లో చర్చకు ఇది దారితీస్తోంది. సమాచార హక్కు చట్టం2005 ద్వారా పారదర్శకంగా వివరాలు అందించిన టీజీఎస్ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఏ. వేణు మాధవ్ తెలిపారు.

# విద్యార్థులకు మంచి పోషకాహారం అందించాలి

**న్నారం,ఫిబ్రవరి24 (ప్రజాజ్యోతి):** బడికి వచ్చే విద్యార్థులకు మంచి పోషకాహారం అందించాలని మంచిర్యాల జిల్లా ఏ సి ఎం ఓ సిహెచ్ లక్ష్మయ్య అన్నారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామంలోని హాస్టల్ తండా ఆశ్రమ పాఠశాల, కొలాంగూడా లోని టీ డబ్ల్యూ పిఎస్ పాఠశాలను మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అలాగే తరగతి గది లోకి వెళ్లి విద్యార్థులని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల హాజరు గురించి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా ప్రాముఖ్యత గురించి తెలియజేసి పిల్లలను ప్రతిరోజు స్కూలుకు పంపించే విధంగా అవగాహన కల్పించాలని కోరారు.



# గమనించాడు మాట ఇచ్చాడు నిలబెట్టాడు

**రేగుల్ గూడ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ**

**సిర్పూర్ పేపర్ మిల్ జీఎం ఎం.ఎస్. గిరి చేతుల మీదుగా 30 మంది గిరిజన విద్యార్థులకు బ్యాగులు**

**విద్యార్థుల ఇబ్బందిని గమనించి తక్షణ సహాయం**

**గిరిజన ప్రాంత విద్యాభివృద్ధికి సంస్థల తోడ్పాటు అవసరం**

**చిన్నారుల ముఖాల్లో ఆనందం నింపిన బ్యాగుల పంపిణీ కార్యక్రమం**

**చదువుకు అండగా నిలిచిన సిర్పూర్ పేపర్ మిల్**

**పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం: ఎం.ఎస్. గిరి**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం రేగుల్ గూడ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం సంతోష వాతావరణం నెలకొంది.సిర్పూర్ పేపర్ మిల్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్. గిరి ఆధ్వర్యంలో 30 మంది గిరిజన విద్యార్థులకు పాఠశాల బ్యాగులు పంపిణీ చేశారు.గత వారం పాఠశాలను సందర్శించిన సందర్భంగా పలువురు చిన్నారులు పుస్తకాలను చేతులతోనే మోసుకెళ్తుండటాన్ని గమనించిన ఎం.ఎస్. గిరి, విద్యార్థుల ఇబ్బందిని దగ్గరగా అర్థం చేసుకున్నారు. చదువుకు అడ్డంకి అయ్యే చిన్న సమస్య కూడా పెద్దదే అంటూ వెంటనే సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే బ్యాగులు సమకూర్చి విద్యార్థులకు అందజేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ సందర్భంగా ఎం.ఎస్. గిరి మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో విద్యా అభివృద్ధి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి తమ వంతు బాధ్యతగా విద్యార్థుల భవిష్యత్తు కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, కష్టపడి చదివి తమ కుటుంబాలకు గౌరవం తేవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అవసరాలను పరిశీలించి అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పేద గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ బ్యాగులు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రభుత్వ పథకాలతో పాటు సంస్థలు, దాతలు ముందుకు వస్తే విద్యా వాతావరణం మరింత మెరుగవుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ రాథోడ్ రవీందర్, ఉపాధ్యాయులు లావడ్యా శంకర్, గ్రామ సర్పంచ్ వాడై సుశీల, ఉప సర్పంచ్ సోయం లచ్చు, గ్రామ పటేల్ సోయం సుంగు తదితరులు పాల్గొన్నారు. బ్యాగులు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. చిన్నారుల చదువుకు అండగా నిలిచిన ఈ కార్యక్రమం గిరిజన ప్రాంతాల్లో విద్యా చైతన్యానికి మరింత ఊతమిచ్చిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.



# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి




**మంచిర్యాల, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ):** 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి అదనపు డీజీపీ మహేష్ భగవత్తో పాటు ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు చేస్తామని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష సమయానికి అనుగుణంగా టీజీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల సురక్షిత రవాణాకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రశ్నాపత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలీస్ అధికారుల సమన్వయంతో ప్రశ్నాపత్రాల రవాణా భద్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు, తగిన వెలుతురు, ఫర్నిచర్ సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ప్రీఫైనల్ పరీక్షలు ముగిసిన అనంతరం ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అల్పాహారం పథకం కింద సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు 21 జిల్లాల నుంచి భూ వివరాలు అందాయని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో భోజనశాలల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ల వద్ద బందోబస్తు కట్టుదిట్టంగా నిర్వహించాలని, పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో అకాల వర్షాలు రైతుల్లో ఆందోళన



**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):** పొలంలో తెల్లగా మెరిసే పత్తి గింజలు చూసే వారికి అది పంట మాత్రమే. కానీ ఆ తెల్లదనంలో దాగి ఉన్నది ఒక రైతు కుటుంబం కన్నీళ్లు, ఆశలు, ఆవేదన. ఉదయం సూర్యోదయం కాకముందే పొలానికి వెళ్లి సాయంత్రం చీకట్లు కమ్ముకునే వరకు కష్టపడే రైతుడు చివరికి చేతికి మిగిలేది మాత్రం అప్పుల చిట్టా. విత్తనాలు కొనడానికి అప్పు.ఎరువులకు అప్పుడు పురుగుమందులకు అప్పుడు పంట చేతికొచ్చేలోపే రైతు మనసు భారంగా మారుతోంది. ఎండలు దెబ్బతీస్తే ఒక బాధ అకాల వర్షాలు కొట్టేస్తే మరో బాధ. ప్రకృతి ఒకవైపు, మార్కెట్ మరోవైపు రెండు వైపులా నలిగిపోతున్నది రైతే.పిల్లల చదువులు ఆపకూడదని రాత్రింబవళ్లు కష్టపడుతున్నాం.. కానీ పంట అమ్మేసరికి ఖర్చు కూడా తిరిగి రావడం లేదు అని పలువురు రైతులు కన్నీటి గళంతో చెబుతున్నారు. మార్కెట్ యార్డుల్లో గిట్టుబాటు ధర లేకపోవడం, మధ్యవర్తుల ఆధిపత్యం రైతుల గుండెల్లో మరింత గాయాన్ని మిగులుస్తోంది.తెల్లని పత్తి ముద్దలు చేతిలో పట్టుకుని రైతు భార్య అడిగే ప్రశ్న ఇవన్నీ అమ్మితే మన అప్పులు తీరుతాయా?అన్నదే. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేక మౌనంగా తల వంచే రైతు కళ్లలో ఆవేదన స్పష్టంగా కనిపిస్తోంది. పత్తి పండించేది రైతుడ కానీ లాభాలు అందుకునేది మరెవరో అన్న భావన గ్రామాల్లో విస్తరిస్తోంది. ప్రభుత్వాలు ప్రకటించే హామీలు రైతుల గుండెల్లో ఆశ వెలిగించినా, అమలులో జాప్యం ఆ ఆశను మళ్లీ చీకటిలోకి నెడుతోంది.ఈ కన్నీటి కథలు కేవలం గణాంకాలుగా మిగలకుండా, రైతు జీవితాల్లో వెలుగులు నింపే చర్యలు తీసుకోవాలని రైతు కుటుంబాలు వేడుకుంటున్నాయి. పత్తి పొలాల్లో తెల్లని పువ్వుల్లా రైతుల ముఖాల్లోనూ ఒక రోజు ఆనందం వికసించాలని గ్రామీణ సమాజం ఆశగా ఎదురుచూస్తోంది. అకాల వర్షాలు పత్తి రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. ఎండలో చెమటోడ్చి పండించిన పత్తి పంట చివరి దశలో ఉండగానే కురిసిన వర్షాలు రైతుల గుండెల్లో ఆవేదన నింపుతున్నాయి. ఎండల మీద ఆధారపడి పెరిగిన పత్తి, తుది దశలో వర్షాల దెబ్బకు నేలకొరిగి నష్టపోతోంది. వానల వల్ల పత్తి బోల్స్ తడిసి, నాణ్యత తగ్గిపోతోంది. ఇప్పటికే మార్కెట్లో ధరల సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులు ఇప్పుడు తడిసిన పత్తిని అమ్మలేక మరింత కష్టాల్లో కూరుకుపోతున్నారు. మధ్యవర్తులు తడిసిన పత్తికి తక్కువ ధరలు చెబుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు పెట్టిన ఖర్చు తిరిగి వస్తుందో లేదో అన్న ఆందోళన ప్రతి రైతు ఇంటి గడప దాటింది.



# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో కళా ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు, యువతకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో ఖామన, కిరిడి గ్రామాలలో, కెరమెరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో అనార్పల్లి, కేలికే గ్రామాలలో, పెంచికల్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో బొంబాయి గూడా, ఎలుకపల్లి గ్రామాలలో, దహెగాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై విక్రం ఆధ్వర్యంలో ఐనం, హాతిని గ్రామాలలో ఈ కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్బెల్ట్ ధరించడం అనివార్యమని సూచించారు. రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్టేక్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్య చర్యల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్.ఐ లు తెలిపారు. వాహనదారులు అప్రమత్తంగా, నియమబద్ధంగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సైలు వాంకిడి ఎస్సై మహేందర్, కెరమెరి ఎస్సై మధుకర్, పెంచికల్పేట్ ఎస్సై అనిల్, దహెగాం ఎస్సై విక్రమ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీస్ కళాబృందం నుంచి సభ్యులు రోహిత్, రామ్చందర్, సంఘవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**దండేపల్లి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అధికారులు పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**185 మంది విద్యార్థుల నిరీక్షణ**

ఈ ఏడాది పరీక్షలకు మొత్తం 185 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు పరీక్షల నిర్వాహకులు వెల్లడించారు.దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు,లింగాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు,కేజీబీవీ ఒకేషనల్ విద్యార్థులు పాల్గొననున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన బెంచీలు, తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతుల్లో లోటు లేకుండా చూడాలని నిర్వాహకులు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షలు పారదర్శకమైన వాతావరణంలో జరిగేలా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీ కేంద్రానికి చేరుకోవాలని, హాల్ టికెట్లు వెంట తెచ్చుకోవాలని సూచించారు.



# ఐఎస్‌సీసీఓఎన్ 23వ వార్షిక సదస్సులో అధ్యక్షుని ప్రసంగం

ౘ సీనియర్ సిటిజన్ల సమస్యలపై కేంద్రానికి విజ్ఞప్తి

**మంచిర్యాల, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ):** ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని రైల్వే ఆడిటోరియంలో ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ (ఐఎస్‌సీసీఓఎన్) 23వ వార్షిక సదస్సు ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సాంబిత్ పత్ర హాజరయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 1500 మంది ప్రతినిధులు, నేపాల్ నుంచి వచ్చిన అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎస్‌సీసీఓఎన్ అధ్యక్షుడు మాట్లాడుతూ, "ఈ సభకు వచ్చిన ప్రతి ఒక్కరూ దేశానికి సేవ చేసిన జీవంత చరిత్రలు. మేము గణాంకాలు కాదుడ అనుభవాల సమాహారం" అని అన్నారు. వృద్ధాప్యం అనేది నిర్లక్ష్యానికి గురికావడం కాదని, గౌరవంతో జీవించాల్సిన దశ అని స్పష్టం చేశారు. వృద్ధుల గౌరవం కోసం ఐఎస్‌సీసీఓఎన్ ఉద్యమం ఐఎస్‌సీసీఓఎన్ కేవలం ఒక సంస్థ కాదని, దేశవ్యాప్తంగా వృద్ధుల గౌరవం కోసం పోరాడుతున్న ఒక జాతీయ ఉద్యమమని తెలిపారు. భాష, మతం, ప్రాంత భేదాలు లేకుండా లక్షలాది సీనియర్ సిటిజన్లను ఏకతాటిపైకి తీసుకువచ్చిందని గుర్తుచేశారు. వృద్ధుల పెన్షన్ సంస్కరణలు, వృద్ధ వైద్యసేవల విస్తరణ, రైల్వే రాయితీల అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినట్టు వివరించారు. పోరాటం కాదుడ సంభాషణే తమ మార్గమని అన్నారు. భారతదేశం వేగంగా వృద్ధాప్య దశలోకి ప్రవేశిస్తున్నదని, రానున్న దశాబ్దాల్లో ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు దాటినవారే ఉంటారని తెలిపారు. ఇది భారం కాదని, ముందస్తు ప్రణాళిక



అవసరమయ్యే జనాభా మార్పు అని పేర్కొన్నారు. ప్రస్తుతం వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలుగా పెరుగుతున్న వైద్య ఖర్చులు, ద్రవ్యోల్బణంతో తగ్గుతున్న స్థిర ఆదాయం, సామాజిక ఒంటరితనం, విధానాల్లో సమగ్ర దృష్టి లేకపోవడం, రైల్వే రాయితీల ఉపసంహరణలను ప్రస్తావించారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం స్వీయ బాధ్యత కూడా అవసరమని, వ్యాయామం, యోగా, సమతుల్య ఆహారం, మానసిక చురుకుదనం, సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. "మేము అనుభవజ్ఞులుడ కాలం చెల్లిన పౌరులు కాదు" అని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు**

ఈ సందర్భంగా ఐఎస్‌సీసీఓఎన్ తరఫున ముఖ్య అతిథికి మూడు కీలక డిమాండ్లు వినిపించారు. సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ వృద్ధుల సమస్యలపై కేంద్రీకృత విధానాల కోసం ప్రత్యేక శాఖ అవసరమని తెలిపారు. రైల్వే రాయితీల పునరుద్ధరణ వైద్యం, కుటుంబ అవసరాలు, తీర్థయాత్రల కోసం రైలు ప్రయాణం అవసరమని, పేద వృద్ధుల కోసం రాయితీలు తిరిగి అమలు చేయాలని కోరారు. కనీస సముచిత పెన్షన్ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కనీస పెన్షన్‌ను నిర్దేశించాలని విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని సమస్యలపై సమీక్ష సమావేశం

**మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ రమ్య సల్ల అధ్యక్షత**

**మంచిర్యాల, ఫిబ్రవరి 24 ( ప్రజా జ్యోతి ):** ఖకొత్తగా ఏర్పాటు అయిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సమస్యలపై సమీక్ష సమావేశంను మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధర్ని మధుకర్ (మేయర్), రమ్య సల్ల (డిప్యూటీ మేయర్) తొలిసారిగా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ జి అన్వేస్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించిన వార్డు ఆఫీసర్లతో ప్రత్యేకంగా సమీక్షను నిర్వహించి, ప్రతి వార్డులో అమలవుతున్న పనుల పురోగతిపై చర్చించారు. ప్రధానంగా శానిటేషన్ మెరుగుదల, మున్సిపల్ పన్నుల వసూళ్లు, పారిశుధ్య నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అన్ని వార్డుల్లో శుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని మేయర్, డిప్యూటీ మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రాజ మనోహర్, మేనేజర్ కరుణాకర్, రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఈఈ రాజేందర్ లు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని, వార్డు స్థాయిలో బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.



# ఆసిఫాబాద్ జనక్కపుర్ 1వ వార్డులో నీటి కొరత

**వాటర్ ట్యాంకర్‌తో తాత్కాలిక ఉపశమనం**

**కౌన్సిలర్ జాడి వినోద్ చొరవతో నీటి సరఫరా**

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణం, జనక్కపుర్ మునిసిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో నెలకొన్న తాగునీటి కొరత సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది. గత కొద్ది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీటితో పాటు గృహ అవసరాల కోసం కూడా నీరు అందుబాటులో లేక మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నట్లు నివాసితులు తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన 1వ వార్డు కౌన్సిలర్ జాడి వినోద్ మున్సిపాలిటీ అధికారులతో సంప్రదించి వెంటనే వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు. ట్యాంకర్ ద్వారా కాలనీలోని పలు వీధుల్లో నీటిని సరఫరా చేయడంతో ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగింది. ట్యాంకర్ ద్వారా నీరు అందించినందుకు స్థానికులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మండలంలో ఎంపీడీవో సత్యనారాయణ పర్యటన

**జైపూర్ ఫిబ్రవరి 24: ప్రజాజ్యోతి:** జైపూర్ మండల పరిధిలోని ఇందారం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. ప్రగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి, లబ్ధిదారులు నిర్దిష్ట గడువులోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎంపీపీ పాఠశాల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. ఉపాధ్యాయులకు బోధనలో నూతన విధానాలను అవలంబించాలని, విద్యార్థుల హాజరు ఫలితాలపై శ్రద్ధ చూపాలని సూచనలు ఇచ్చారు. ఆధారిత విద్యా బోధన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగంపై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యం మరియు తాగునీటి సరఫరా పరిస్థితులను కూడా పరిశీలించి, వర్కర్లకు అవసరమైన సూచనలు అందించారు. అనంతరం ఇందారం రామారావుపేట గ్రామపంచాయతీలలో జరుగుతున్న ట్రెంచెస్ పనులను పరిశీలించగా పనుల పురోగతిని సమీక్షించి, కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రభుత్వం నిర్ణయించిన నోటిఫైడ్ వేజ్ రేట్ రూ. 307/- పొందేందుకు అవసరమైన కొలతల (మెజర్‌మెంట్) విధానంపై అవగాహన కల్పించారు.

# హెల్మెట్ ధరించకపోతే ప్రాణాలకే ముప్పు అరైవ్ అలైవ్: ఏఎస్పీ చిత్తరంజన్

**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 24, (ప్రజాజ్యోతి):** అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండల కేంద్రంలోని జైత్వాన్ బుద్ధ విహార్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగోషే పెంటు (బెండార గ్రామం) కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ద్విచక్ర వాహనదారులకు 25 హెల్మెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మృతుడి కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ.. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. అలాగే రాష్ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. వాహనదారులు అందరూ తమ వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వాంకిడి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, వాంకిడి సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆసిఫాబాద్ కలెక్టరేట్‌లో అకస్మిక తనిఖీ: సమయపాలన, ప్రజాసేవపై ప్రత్యేక దృష్టి



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత మంగళవారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ భవనంలోని ప్రధాన ప్రణాళికాధికారి కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో సిబ్బంది హాజరు, సమయపాలన మరియు ఉద్యోగుల విధి పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ హరిత సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రతి ఉద్యోగి సమయానికి హాజరై ఉన్నారా, విధులు నిర్దిష్టంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకున్నారు. సమయపాలనలో లోపాలు ఉన్నారా అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత, కార్యాలయ సిబ్బందికి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సూచనలు చేశారు. కలెక్టర్ హరిత ఈ అకస్మిక తనిఖీ ద్వారా ప్రతి ఉద్యోగి ప్రజాసేవలో నిబద్ధతను పాటించాలనేది గుర్తు చేశారు. "ప్రజలకు సమయానికి, నాణ్యతగల సేవలు అందించడమే మా ప్రథమ కర్తవ్యమే" అని పేర్కొన్నారు. ఆయన కార్యాలయ సిబ్బందికి సమయపాలన, విధి నిష్పత్తి, బాధ్యతలపై కఠిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇది ఉద్యోగులందరికీ ఒక హెచ్చరికగా ఉన్నప్పటికీ, ప్రజాసేవలో కృషి పెంపొందించడానికి ఒక అవకాశం అని కూడా అధికారులు భావిస్తున్నారు. స్థానిక నివాసితులు, అధికారుల సమయపాలనను పరిశీలించడం ద్వారా ప్రజాసేవ మరింత నాణ్యతగలవ్వాలని ఆశ వ్యక్తం చేశారు

# ఇంటర్మీడియట్, పదవ తరగ తి పరీక్షలను పకడ్బందీ గా ని ర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్, పదవ తరగ తి పరీక్షలను ఎటువంటి లో టుపాట్లు లేకుండా నిర్వహిం చాలని తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి రా మకృష్ణారావు జిల్లా కలెక్టర్ల ను, అధికారులను ఆదేశించా రు. మంగళవారం, రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, హైదరాబాద్ నుం చి, ఇంటర్మీడియట్, పదవ త రగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో కలి సి, అన్ని జిల్లాల కలెక్టర్లతో స మీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా సీ ఎస్ మాట్లాడుతూ, ఎస్ ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతం గా పూర్తి చేయాలన్నారు. పరీ క్షల నిర్వహణపై పలు అంశా లను చర్చించారు. పరీక్షల ని ర్వాహణపై వివరాలను జిల్లా ల వారీగా కలెక్టర్లను అడిగి తె లుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి పాల్గొన్న అనంత రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఇంటర్మీడియ ట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుం డా నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు. ఇంటర్మీడి యట్ కు సంబంధించి జిల్లా ల్లో మొత్తం నేటి నుంచి, మా ర్చి 18 వరకు, 8635 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థు లు, 8891 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొ త్తం కలిపి 17,526 విద్యార్థు లు, 31 పరీక్షా కేంద్రాల్లో పరీ క్షలు రాయనున్నారని అన్నా రు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వర కు ఉదయం 9.30 నుంచి, 12 .30 వరకు, 52 పరీక్షా కేంద్రా ల్లో మొత్తం 10,928 మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అ న్ని పరీక్షా కేంద్రాలలో త్రాగు నీ రు, విద్యార్థులకు సౌకర్యవం తమైన బెంచీలు, సరైన లైటిం గ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చే యాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అను గుణంగా బస్సులను నడపా లని పేర్కొన్నారు. పరీక్షలు జ రుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలు గకుండా చర్యలు తీసుకోవాల ని వివరించారు. పరీక్షా కేంద్రా ల సమీపంలో జిరాక్స్ దుకా ణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘ టనలు జరుగకుండా, పారద ర్శకంగా పరీక్షలను పూర్తి చే యాలని తెలిపారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**బోథ్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మీర్ ఇర్షద్ అలీ అనే యువకుడు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం స్థానిక బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు వివిధ అవసరాల రిత్యా బయటికొచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. బోథ్ పట్టణానికి ఇతర ప్రాంతాల వారు పలు పనుల నిమిత్తం వస్తుంటారు, అని వేసవి దృష్ట్యా ప్రజల దాహాన్ని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఇలా ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.





# యూనియన్ బ్యాంక్ నుంచి హైవే ఫ్లైఓవర్ వరకు రోడ్ నిర్మాణానికి డిమాండ్

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గుండి రోడ్డులో యూనియన్ బ్యాంక్ ముందు నుండి హైవే ఫ్లైఓవర్ వరకు లింక్ రోడ్ నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈరోజు ప్రజాప్రతినిధులు కలెక్టర్ కార్యాలయానికి మెమోరండం సమర్పిస్తూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు వివరించినట్లుగా, ప్రస్తుత రహదారి సదుపాయం లేకపోవడం వల్ల రాకపోకలు కష్టసాధ్యంగా మారుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత సవాళ్లతో నిండిపోతుంది, అత్యవసర సందర్భాల్లో ప్రజలకు సమస్యలు ఎదురవుతున్నాయి. సమావేశంలో మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ గోవింద్ మరియు గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యుడు జావేద్ పాల్గొన్నారు. అధికారులు సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.

# 8వ వార్డు అంగన్వాడీ కేంద్ర సేవల సమీక్ష: ఆరోగ్యం, పోషణపై కౌన్సిలర్ దృష్టి

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణ లోని 18వ వార్డు కౌన్సిలర్ పుష్పలత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. సందర్శనలో కౌన్సిలర్, పిల్లలు మరియు గర్భిణీ తల్లులకు అందిస్తున్న పోషకాహార సరఫరా, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కౌన్సిలర్ పుష్పలత , కేంద్రంలో అందుతున్న ఆరాటిసి పౌష్టికాహారాన్ని (సప్లీమెంటరీ న్యూట్రిషన్ ) మెనూ ప్రకారం సమయానికి సరఫరా చేయడంలో అంగన్వాడీ టీచర్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కౌన్సిలర్ వ్యాఖ్యానంలో, "ప్రతి చిన్నారి మరియు గర్భిణీ తల్లికి అవసరమైన పోషకాహారం అందించడమే మన ఆరోగ్యభారతి కార్యక్రమాల ముఖ్య లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ సందర్శన ద్వారా, 18వ వార్డు ప్రజల ఆరోగ్యం మరియు పోషణ రంగాల్లో అంగన్వాడీ కేంద్రం సమర్థవంతంగా సేవలు అందిస్తున్నదని కౌన్సిలం

# ఆలయ వార్షికోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**నేరడిగొండ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి ):** నెరడిగొండ మండలంలోని తన స్వగ్రామం రాజురా లో గల జగజ్జనని జగదాంబ మాత, సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - హరిప్రియ, దంపతులు శేఖర్ మహరాజ్ చే ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో జాదవ్ రేణుక భీమ్రావు, జాదవ్ లక్ష్మీ గణేష్, కళా స్వరాజి, రాథోడ్ శ్రీలేఖ రవీందర్, అనుసూయ వసంతరావు, లక్ష్మీ సవాయ్ రావు, జాదవ్ సుశీల రామచందర్, రాథోడ్ లక్ష్మీనారాయణ, జాదవ్ శీలా మంగ్య , రామారావు పటేల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అరాచకాలు, దౌర్జన్యం తో ము న్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన మున్సిపాలి టీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున అరాచకాలకు దౌర్జ న్యాలకు పాల్పడిందని, వీటికి పోలీసు అధికారులు కొందరు వత్తాసు పలికారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదిలాబాద్ జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఇతర పార్టీ నేతలను మంగళ వా రం పరామర్శించిన అనంతరం పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నేతలతో కలిసి జిల్లా జైలు ఎదుట మీడియాతో భారత రాష్ట్ర సమితి (బిఆర్ ఎస్)వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు చేసినా కాంగ్రెస్ పార్టీకి, భారతీయ జనతా పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, తమ పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం, దాడులు చేయడం లాంటి అ రాచకాలు కాంగ్రెస్ పార్టీ చేసిం దని అన్నారు. ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అప హాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మా ర్గాలను మొత్తం రాష్ట్రం గమ నించిందని అన్నారు. మంచి ర్యాల జిల్లా క్యాతన్‌పల్లి ము న్సిపాలిటీలో తమ పార్టీకి 10 స్థానాలు, మాతో పొత్తులో ఉన్న సిపిఐ పార్టీకి 4 స్థానాలు - మొత్తం 14 స్థానాలు వస్తే అ ధికారం చేజిక్కకుండా కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేసిందని, కేవలం ఏడు స్థానాలు 22 స్థానాల్లో గెలిచినా అప్రజాస్వామి కంగా ఆ మున్సిపాలిటీని దక్కించుకునే అధికార దాహం, కక్కుర్తి కాంగ్రెస్ పార్టీ చూపించిందని ఆరోపించారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు స్థానిక మంత్రి వివేక్ దురాగతాలు, అధికార యంత్రాంగం పూర్తిగా అరాచకంగా ప్రవర్తించి ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేశారని అన్నారు. కేవలం అక్కడే కాకుండా అనేక ప్రాంతాల్లో, ము ఖ్యంగా రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నం వంటి చోట్ల కూడా ఇదే రకమైన అరాచకాన్ని కాం గ్రెస్ పార్టీ చేసిందని అన్నారు. అయితే క్యాతన్‌పల్లిలో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మా 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి లొంగకుండా నిలబడి తే, మా పార్టీ మహిళా కౌన్సిల ర్ల మీద కాంగ్రెస్ పార్టీ కౌన్సిల ర్లు అసభ్యంగా ప్రవర్తించి దా డికి దిగినా అక్కడ ఉన్న మం త్రి గానీ, ఎంపీ గానీ నవ్వుకుం టూ చూశారు కానీ నిలువరించే ప్రయత్నం చేయలేదని, ఇం త దిగజారుడు రాజకీయం బ హుశా దేశ చరిత్రలో ఎక్కడ కూడా జరిగి ఉండదని అన్నా రు.మరోవైపు జనగామలో కూ డా దళిత మహిళా కౌన్సిలర్ ను చేయి పట్టి బలవంతంగా గుంజి చిల్లరగా ప్రవర్తించారని, అయితే క్యాతన్‌పల్లి మున్సి పాలిటీలో కాంగ్రెస్ అరాచ కా లను, అధికారుల అక్రమాల ను ప్రశ్నిస్తే తమ మాజీ ఎమ్మె ల్యే బాల్క సుమన్ తో పాటు ఉపాధ్యక్షులు, మున్సిపల్ ఉ పాధ్యక్షులు మూల రాజిరెడ్డి ని, ఇంకొంతమంది పార్టీ నేత లను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారని అన్నారు. అయితే అరాచకాల ను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసు లు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అ డ్డగోలుగా పోలీసులను బండ బూతులు తిట్టిన, బట్టలు ఊ డదీసి కొడతా అన్న, ఈడియట్ అంటూ యూజ్ లెస్ ఫెలో అంటూ మాట్లాడినా పోలీసులు ఎలాంటి కేసులు పెట్టలేద ని అన్నారు. అయితే రాష్ట్ర డీజీపీ ఒక పార్టీకి ఒక న్యా యం, కాంగ్రెస్ - బీజేపీకి ఇంకో న్యాయం అన్నట్లు వ్యవహరి స్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నా యకుల అరాచకాలు డీజీపీకి కనిపించడం లేదా అని కేటీ ఆ ర్ ప్రశ్నించారు. మరోవైపు క్యా తన్‌పల్లి మున్సిపాలిటీలో ఒక్కొక్కరికి మూడు కోట్ల రూపా యల డబ్బులు ఆశ చూపినా నిజాయితీ కలిగిన బిడ్డలుగా కౌ న్సిలర్లు లొంగలేదని, మీ పై సలు వద్దు, ఖచ్చితంగా మా నాయకుడు కేసీఆర్ వెంట ఉంటాం, మా సోదరుడు సు మన్ వెంట ఉంటా మంటూ



అండగా నిల బడ్డారని అన్నా రు. ఇంత బలంగా నిలబడిన మా పార్టీ కౌన్సిలర్లకు, పొత్తు ధర్మానికి అనుగుణంగా నిలబడిన సిపిఐ నాయకులకు ధ న్య వాదాలు తెలియ జే స్తున్నామని అన్నారు. అయితే సుమన్‌ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న వాళ్ళ కి ఒక్కటే చెబుతున్నా సుమన్ కి ఇవాళ జైలుకు పోవడం కొత్త కాదు, ఉద్యమ కాలంలో అనేకసార్లు జైలుకు పోయిం డు, ఆరు నెలలకు పైగా వివిధ సందర్భాల్లో జైల్లో ఉన్నాడు, పోలీసుల అరాచకాలు, పోలీ స్ స్టేషన్లు అయితే లెక్కలో లే నంత గొప్పగా పోరాటం చేసిండు, అలాంటిది రేవంత్ రెడ్డి ఈ అక్రమ కేసుతో మా నాయకుడిని భయపెట్టిస్తామంటే ఎ వరూ భయపడరని అన్నారు. ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి, మళ్ళీ నువ్వు చిప్పకూడు తినే టైం వస్తుం దని, తప్పకుండా ఆ రోజు నువ్వు తగిన శిక్షను అనుభవిస్తా వు అని శాపనార్థాలు పెట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కూ డా పెద్ద పెద్ద సినిమా డైలాగు లు కొట్టినాడు - రెడ్ బుక్ ఉం డదు, పింక్ బుక్ ఉండదు, కా కి బుక్ ఉంటుంది అని. మరి ఈ రోజు కాకి బుక్ ఎక్కడికి పోయింది? మీ పోలీసులను యూజ్ లెస్ ఫెలో అన్నా, బట్ట లు ఊడదీసి కొడతాం అన్నా కేసు ఎందుకు పెట్టడం లేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కేంద్రంలో అధి కారంలో ఉంది కాబట్టి వాళ్లకు ఒక నీతి, ప్రతిపక్షంలో ఉన్నా ము కాబట్టి మాకు ఒక నీతి అ నే విషయాన్ని డీజీపీ తెలియ జేయాలని, డీజీపీ గానీ, రేవం త్ రెడ్డి గానీ అధికారం ఎవడికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవు తారు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. రాష్ట్రంలోని కొంతమంది పో లీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారు. న్యా య నిపుణులు, మా లీగల్ టీమ్ అంతా ఉన్నారు.

### ఆ వెయ్యి కోట్లు ఎక్కడివి...?

తెలంగాణ రైతులకు రైతు బం ధు ఇచ్చే తెలివి లేదు కానీ గాంధీ కుటుంబానికి మాత్రం 1000 కోట్లు ఇస్తాడంట, ఢిల్లీకి ఇవ్వడానికే నీ దగ్గర 1000 కోట్లు ఉన్నాయంటే మరి నీ దగ్గర ఎన్ని కోట్లు ఉన్నట్టు?తెలంగాణ రైతులకు రైతు బంధు ఇచ్చే తెలివి లేదు కా నీ.. గాంధీ కుటుంబానికి మా త్రం 1000 కోట్లు ఇస్తాడంట, ఎవడబ్బ సొమ్మని గాంధీ కుటుంబానికి 1000 కోట్లు ఇ స్తా వ్? అని కెటిఆర్ ప్రశ్నించారు గాంధీ కుటుంబానికే నువ్వు 1000 కోట్లు ఇస్తున్నావ్ అని అంటే నువ్వు ఎంత దోపిడీ చేస్తున్నావో అర్థమైతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అ దిలాబాద్ జిల్లా పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే బా ల్కొండ, ఎమ్మెల్యే పల్లా రాజే శ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేసంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే,కె.పి. వివేకానంద గౌడ్, ఎమ్మెల్య, గ్యాదరి కిషోర్, మాజీ ఎమ్మె ల్యే,గొంగిడి సునీత, మాజీ ఎ మ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎ మ్మెల్యే, ఆర్మూర్, జాన్సన్ నా యక్ ఖానాపూర్ నియో జక వర్గ ఇంచార్జ్, గెల్లు శ్రీనివాస్, మాజీ చైర్మన్ తుంగ బలు సతీశ్, పల్ల ప్రవీణ్, బిఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ రజక సంఘ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**పసిపాప మరణానికి కారణమైన వారిపై హత్య నేరం కేసు పెట్టాలి**

**ఖానాపూర్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో దళిత రజక కుటుంబాలను అడ్డుకోవడంతోపాటు పసిపాపను తొక్కి చంపిన పెత్తందారులను హత్య నేరం కింద వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలంటూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో రజక సంఘ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు స్థానిక తెలంగాణ తల్లి చౌక్ లో రజక సంఘాలతో పాటు పలు దళిత బీసీ కులాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని దొరల రెడ్డి సామాజిక అహంకార కులాల చర్యల్ని పలువురు తీవ్రంగా ఖండించారు చిన్న కులాల పట్ల స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు గడిచిన అంటరాని కులాలుగా విడదీస్తూ నీచానికి వడగడుతున్న ఉన్నత ఓసి కులాలకు పసిపాపఉసురు తగులుతుందని అన్నారు జాతరలో దర్శనం టికెట్ కు రసీదు ఇవ్వాలని అడిగినందుకు పెత్తందారులు దాడి చేసి కొట్టడమే కాకుండా పసిపాపను కాలితో తొక్కి చంపిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి వారిపై హత్య నేరం కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు బాధితులు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదులను పక్కనపెట్టి పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధితులపై రివర్స్ కేసు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమే అవుతుందని పలు దళిత బిసి సంఘాలు ఆరోపించాయి కార్యక్రమంలో రజక సంఘ నాయకులు లింగన్న నరసయ్య శంకర్ భూమవ్వలతో పాటు ఇతర దళిత బీసీ సంఘాల నాయకులు జన్నారం శంకర్ బొమ్మన సురేష్ రాజేష్ ప్రణయ్ చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసులు పెత్తందారులకు కొమ్ము కాయడం బాధాకరమని పేర్కొన్నారు తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని బాధిత కుటుంబానికి అధికార ప్రభుత్వం న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**నేరడిగొండ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలం కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలోని మల్లన్న దేవస్థాన జాతరలో కొంతమంది 2ఏళ్ల పాపను కాళ్ళతో తన్ని చంపివేయడంతో ఆ ఘటనకు నిరసనగా ఆ పసిపాప ఆత్మకు శాంతి చేకూరాలని, నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నేరడిగొండ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన విధుల గుండా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాబ్లే సంతోష్ సింగ్, గజ్జల శంకర్, జూల సంతోష్, రమణ, గంగయ్య, శ్రీకాంత్, దేవేందర్, రతీష్, రాజేశ్వర్, ప్రశాంత్, అఖిల్, నారాయణ, ప్రదీప్, రంజిత్, జైసింగ్,సాయి, సురేష్, సాత్విక్, లడ్డు, యువకులు తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ కార్పొరేషన్ భూముల్లో అక్రమ మొరం తవ్వకాలు

**నేరడిగొండ, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** ఒనేరడిగొండ మండలం లకం పూర్ (జి) గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఎస్సీ కార్పొరేష న్ భూములు కొనుగోలు చేసి కొందరు అక్రమ మొరం తవ్వ కాలు జరుపుతున్నారు. ఎ లాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళు గప్పి ఈ మొరం తవ్వకాలను చేపడు తున్నారు. మండలంలోని లకం పూర్ (జి)గ్రామ పంచా యతీ పరిధిలోని ఎస్సీ కార్పొరేషన్ భూములను కొనుగోలు చేసి అక్రమంగా మొరం తవ్వ కాలు జరుపుతున్నారు. ఆ గ్రామ పెద్దలకు గాని, మండల తాసిల్దార్ కి గాని అధికారుల అనుమతి గానీ ఎలాంటివి అ నుమతి తీసుకోకుండా మొరం తవ్వకాలు జరుపుతున్నారు. ఈ తవ్వకాలతో లకంపూర్ జి గ్రామ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. కొత్తగా వేసిన రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారినట్లు ఆ గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ అక్రమ మొరం తవ్వకాలతో పక్కనే ఉన్న రైతుల పంట పొలాల్లోకి నీరు పోయి పంటలు పాడవుతు న్నాయని



వాపోయారు. రైతు లు ఈ అక్రమ తవ్వకాలపై మంగళవారం తహసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మండల తహసి ల్దార్ అధికారులు ఆర్ఐ నాగో రావ్ ను సంప్రదించగా ఇకపై ఏవైనా జెసిపిలు గాని ట్రాక్టర్లు గాని తవ్వకాలు జరిపిన వ హానాలను సీజ్ చేసి జరిమా నా విదిస్తామని తెలిపారు.

# యుద్ధ ప్రాతిపదికన ఆదిలా బాద్ విమానాశ్రయ పనులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వి మానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, పట్టణ విస్తీ ర్ణంతో పాటు స్థానిక యువత కు ఉపాధి అవకాశాలు లభి స్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఆదిలాబాద్ విమానాశ్ర యం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆ యన సంబంధిత శాఖల అధి కారులతో ఉన్నత స్థాయి స మీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను యుద్ధ ప్రా తిపదికన పూర్తి చేయాలని ఆ దేశించారు. ప్రధానంగా రన్ వే విస్తరణకు సంబంధించి రహ దారుల మళ్లింపు, విద్యుత్ లై న్ల తరలింపు వంటి అంశాలపై ఆర్అండ్‌బీ, విద్యుత్, రెవె న్యూ శాఖల అధికారులు స మన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకరణలో భాగంగా ప్రభావితమయ్యే వ్య వసాయ భూములకు సంబం ధించి పూర్తి స్థాయి అంచనా లతో కూడిన నివేదికలను తక్ష ణమే సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సమ స్యలు ఉంటే తమ దృష్టికి తీ సుకురావాలని, ప్రాజెక్టు ఆల స్యం కాకుండా ప్రతి అడుగు లోనూ పారదర్శకత పాటించా లని అధికారులను కోరారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడు తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్ర య పనుల్లో నెలకొన్న సాంకే తిక అడ్డంకులను తొలగించే దుకు కృషి చేస్తున్నట్లు తెలిపా రు. కేంద్ర ప్రభుత్వం నుంచి రా వాల్సిన అనుమతులు, నిధు ల విషయంలో తాము



నిరంత రం పర్యవేక్షిస్తున్నామని, త్వర లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చా రు. సరిహద్దు జిల్లా అయిన ఆదిలాబాద్‌కు ఈ విమానాశ్ర యం ఒక వరంలా మారుతుం దని అన్నారు. ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ, విమానాశ్రయం రాకతో ఆది లాబాద్ జిల్లా పారిశ్రామికం గా, ఆర్థికంగా అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొ న్నారు. గత పాలకుల నిర్ల క్ష్యం కారణంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేసేం దుకు ప్రస్తుత ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎ యిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే రవాణా సౌకర్యాలు మె రుగుపడటమే కాకుండా, కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని, దీని ద్వారా స్థాని క యువతకు ఉపాధి మార్గా లు మెరుగవుతాయని ఆయ న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అద నపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, వి విధ శాఖలఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం

**సారంగాపూర్, ఫిబ్రవరి 24,ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు ఈ శిక్షణను ప్రారంభించారు.మండల వ్యాప్తంగా మొత్తం 282 మంది వార్డు సభ్యులకు రెండు విడుతలలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ శిక్షణ ద్వారా వార్డు సభ్యులు ప్రభుత్వ నిధుల వినియోగంపై అవగాహన పెంచుకుంటారు.మంగళవారం మొదటి విడతలో 140 మంది వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు, వాటిని ఎలా ఖర్చు చేయాలి అనే దానిపై టి.ఓ.టి ట్రైనర్స్ వివరించారు. ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం వార్డుల అభివృద్ధికి, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతను పెంచడానికి దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డిటీఎం శ్రీదేవి, ఎంపీఓ అజీజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# అదిలాబాద్ ఎంపీ గోడం నగే ష్ లో ఘనంగా సన్మానించిన టీజీవో నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ పార్లిమెంట్ స భ్యులు గోడం నగేష్ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టీజీఓ అ ధ్యక్షులు యస్ బ్రహ్మానంద్ రెడ్డి, ఆ సంఘం జిల్లా కార్య దర్శి రమణ చారి తో పాటు సంఘ నాయకులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘణంగా సన్మా నించారు.ఈ సందర్భంగా ఎంపి నగేష్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కొరకే కాకుండా అక్షర క్రమంలో ముందు ఉన్నటువంటి అద వుల, ఆదివాసీల శాతం అధి కంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా లోని ప్రజలకు మెరుగైన సేవ లు అందే విధంగా కృషి చే యాలని ఈ సందర్భంగా సూచించారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించాలి ఎస్సై శ్రీకాంత్

**రెండవ విడత అరైవ్ అలైవ్**




**సారంగాపూర్, ఫిబ్రవరి 24,ప్రజా జ్యోతి :**నిర్మల్ జిల్లా ఎస్పి డా, జానకీ షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు రెండవ విడత ఖతీతీఅజవ-ఖ్రీఅజవ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జాం గ్రామంలో వాహనదారులతో ఎస్సై శ్రీకాంత్ మాట్లాడతు ద్విచక్ర వాహనాలు నడిపే వారు,వెనుక కూర్చున్న వారు కూడా తప్పకుండా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణభద్రతకు కాపాడలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ ఉందని,హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించడం జరుగుతుందని,వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది లింగరావ్, వినీల్, రవి పాల్గొన్నారు.

# ఉట్నూర్ వికాసం పాఠశాల వి ద్యార్థుల కృషి

**ఆదిలాబాద్ బ్యూరో , ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి ) :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గత 17న జీ సీ పీ ఈ బి పి డి కాలేజీ సికింద్రాబాద్ లొ నిర్వ హించిన రాష్ట్ర స్థాయి దివ్యాం గుల సి డబ్లు ఎస్ ఎన్ క్రీడా పోటీలలో ఉట్నూర్ వికాసం పాఠశాల విద్యార్థులు అత్యు త్తమ ప్రతిభ కనబరిచి మొత్తం 25 బహుమతులు సాధించా రు. ఈ విజయంతో అదిలాబా ద్ జిల్లాకు రాష్ట్రస్థాయి ఛాంపి యన్ షిప్ అందించారు. అం దువలన కలెక్టర్ రాజర్షి షా ఈ రోజు వికాసం స్కూల్ పిల్లలకు ఉపాధ్యాయ బృందానికి ప్ర త్యేకంగా అభినందిస్తు భవి ష్యత్తులో ఇలాంటి ఎన్నో బ హుమతులు గెలవాలని ఆ కాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ జిల్లా స్పోర్ట్స్ అధికారి పార్థసారధి, వికాసం ప్రిన్సిపాల్ రాథోడ్ వికాస్, అ థ్లరి కోచ్ రాథోడ్ అశోక్, పిడి కొ ట్నాక్ జల పతి రావు, వికా సం పాఠశాల ఉపాధ్యాయు లు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాలు అవగాహన తో నివారణ సాధ్యం



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** ఇంటికి గృహలక్ష్మి మహిళ కా వున మహిళకు అవగాహన కల్పించడం వల్ల రోడ్డు ప్రమా దాలు నివారించవచ్చునే సదుద్దేశంతో మంగళ వారం సా యంత్రం ఐదు గంటలకు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆలోచన మేరకు ప్రారంభమైన కార్యక్రమం "అరైవ్ ఆలైవ్ 2.0" లో పట్టణంలోని అంగ న్వాడి, ఏఎన్ఎం ఆశా వర్కర్లకు రోడ్డు భద్రత పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతి థులుగా పాల్గొని మహిళలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రా మాలలో పట్టణాలలో మహిళ లు మీటింగ్ జరుగుతున్న సందర్భంలో రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ వారు హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తలు చుకుంటే ప్రతి ఒక్కటి సాధ్యమని ప్రమాదాల నివారణ మహిళలు ఆధిపత్యంతో సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించేలా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిం చగా వాహనం నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రణలో ఉంచు కోవాలని తెలిపారు. ట్రిపుల్ రై డింగ్, రాంగ్ సైడ్ ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ లాంటివి చే యవద్దని తెలిపారు. మంగళ వారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మే రకు ఈరోజు అన్ని మండల కేంద్రాలలో మహిళలకు అవ గాహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారించేం దుకు జిల్లా పోలీస్ యం త్రాంగం తమవంతు కృషి చేస్తుం దని తెలిపారు. ముఖ్యంగా మహిళలు గృహలక్ష్మి గా పా త్ర పోషిస్తుంటారని కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం రాకుండా పర్యవేక్షించాలంటే వారు సమాజ భద్రతలో, కు టుంబ భద్రతలో కీలక పాత్ర పోషిస్తూ తమ కుటుంబ స భ్యుల ప్రాణ రక్షణకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా తమ కుటుంబ సభ్యు లు భర్త, పిల్లలు, అన్నదమ్ములు ప్రతిరోజు వాహనంపై బ యటకు వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించేలా ప్రోత్సహిం చాలని, హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 250 మంది మహిళ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాటిస్తూ తమ ఏరి యాలలో జరుగు కార్యక్రమం లో రోడ్డు ప్రమాదాలపై అవ గాహన కల్పించి చైతన్య పరు స్తామని హామీ ఇచ్చారు. ప్ర త్యేకంగా చావర అకాడమీ పాఠశాల విద్యార్థులు వారి నృత్య ప్రదర్శన ద్వారా ట్రాఫిక్ నియమాలపై, రోడ్డు ప్రమాదా లపై అవగాహన కల్పించేలా చక్కటి ప్రదర్శనను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అ దనపు ఎస్పి పరిపాలన పి మౌనిక ఐపిఎస్, మెప్మా పీడీ సివిఎన్ రాజు, అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్ట ణ సిఐలు కె నాగరాజు, కర్రె స్వామి, ప్రణయ్ కుమార్, పో లీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆదిలాబాద్ రిమ్స్ ప్రగతిపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగ ళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ అధ్యక్షతన రిమ్స్ అభివృద్ధిపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిమ్స్ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రు ల ప్రస్తుత ప్రగతిపై సమగ్ర నివే దికను రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్ సమర్పించా రు. ఆసుపత్రిలో అందుబాటు లో ఉన్న మౌలిక సదుపాయా లు, వైద్య సేవల స్థితిగతులు, సిబ్బంది భర్తీ, పరికరాల విని యోగం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీ క్షలో ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తు, వైద్య, విద్య సంచాలకులు (డిఎంఈ) డాక్టర్ నరేంద్ర కుమార్ పాల్గొని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచిం చారు. రిమ్స్ అభివృద్ధి పనుల సమర్థ పర్యవేక్షణ కోసం డాక్ట ర్ విమల థామస్, ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ శేషగిరి రావులను ప్రత్యేక అధికారులుగా నియ మించాలని సమావేశంలో నిర్ణ యించారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ప్రజలకు నాణ్యమై న, ప్రత్యేక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రణాళి కలు అమలు చేస్తున్నట్లు అధి కారులు తెలిపారు.

## సీఎం కప్ 2025-26: ఖోఖో ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారుల ఘనవిజయం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రజా జ్యోతి):** సీఎం కప్ 2025-26 ఖోఖో లో జిల్లా క్రీడాకారుల ఘనవిజ యం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. మంగళవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో 'సీఎం క ప్ 2025-26' రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన పథకాలు సాధించిన విజేతలను ఎంపీ గో డం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన 'సీఎం కప్ 2025-26' రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆది లా బాద్ జిల్లా ఖోఖో జట్టు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కన బరిచి పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడా రు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వివిధ విభాగాల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించి జిల్లా గర్వించేలా చేశారు. ఈ పోటీల్లో జిల్లా నుండి మొత్తం ఆరుగురు క్రీడాకారులు బంగా రు పథకాలు సాధించారు. వా రిలో నాగిని ప్రియ (44 కేజీ లు) సహస్ర (48 కేజీలు), అలే ఖ్య (57 కేజీలు), లోకేష్ (55 కేజీలు), తరుణ్ (60 కేజీలు), హర్షవర్ధన్ (66 కేజీలు) ఉన్నా రు. అలాగే మనోజ్ (40 కేజీ లు), మధు (+66 కేజీలు) వెం డి పథకాలు సాధించగా, అక్షి త (63 కేజీలు) కాంస్య పథ కాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజే శ్వర్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, కోచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

